వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 111 | శుక్రవారం | 27 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


8లో

## 5జీ ల్యాబ్ దక్కించుకున్న నిట్

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన ప్రధాని మోడీ

# ఆగమాగం కాకండి అబద్ధాలు విని మోసపోకండి





ఎన్నికలు అనగానే కొత్త కొత్త వాళ్లు వస్తుంటారు.. లేనిపోని అబద్ధాలు చెబుతుంటారు.. డబ్బులు వెదజల్లుతారు.. ఎన్నికల్లో గెలిచేందుకు పడరాని పాట్లు పడుతారు..వారి మాటలతో ఆగమాగం కాకండి.. అబద్ధాలు విని మోసపోకండి.. ఎవడో చెప్పిండని, ఏదో అంటున్నాడని ఆకర్షితులు కాకండి.. విజ్ఞతతో ఆలోచించాలంటూ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే.. ఇప్పుడు ఎలా ఉందో మీరే ప్రత్యక్ష్యంగా చూస్తున్నారు. బీఆర్ఎస్ వచ్చిన తర్వాత అద్భుతంగా అభివృద్ధి సాధించాం. తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించుకున్నాం. దేశంలో ఎక్కడాలేని విధంగా జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసుకొని ఆరోగ్య తెలంగాణగా అభివృద్ధి చెందుతున్నాం. ఏ రాష్ట్రంలో కూడా 24గంటల కరెంట్ ఇవ్వడం లేదు. ధరణితో రైతుల కష్టాలు తీర్చాం. వీటన్నింటినీ గుర్తించాలంటూ కోరారు. బీఆర్ఎస్ కు మరోసారి పట్టం కట్టాలంటూ విజ్ఞప్తి చేశారు. - వరంగల్ వాయిస్, వరంగల్

వివరాలు 2లో..

## విజ్ఞతతో ఆలోచించాలి

## కాంగ్రెస్ వస్తే కాటగలుసుడే..

## విజయ శంఖారావ సభల్లో సీఎం కేసీఆర్


8లో..

## పైసలిచ్చుకో.. టికెట్ పుచ్చుకో..

గెలుపు గుర్రాల పేరిట దందా

రాజకీయాన్ని భ్రష్టు పట్టిస్తున్న నేతలు

నీతి, నిజాయితీ పరులకు దక్కని టికెట్

## 50వేల మెజార్టీతో గెలుస్తా..

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్


8లో




వరంగల్ వాయిస్ కథనానికి స్పందన

## మురుగు తొలగింది

మురుగు..మూడు రోజులు, పట్టించుకోని బల్దియా పేరిట బుధవారం వరంగల్ వాయిస్ దిన పత్రికలో ప్రచురితమైన వార్తకు గ్రేటర్ అధికారులు స్పందించారు. వరంగల్ చౌరాస్తా నుంచి స్టేషన్ రోడ్డు ప్రధాన రహదారిలో గత నాలుగు రోజులుగా మురుగు కాలువలు చెత్తతో నిండిపోయి ఉప్పొంగడంతో రహదారి బురదమయంగా మారిన విషయం తెలిసందే. అయితే శుక్రవారం ఉదయం బల్దియా సానిటేషన్ సిబ్బంది మురుగు కాలువను శుభ్రం చేయడంతో బాటసారుల కష్టాలు తీరాయి.
- వరంగల్ వాయిస్, వరంగల్




# ఆగమాగం కాకండి.. అబద్ధాలు విని మోసపోకండి



**విజ్ఞతతో ఆలోచించాలి**

**కాంగ్రెస్ వస్తే కాటగలుసుడే..**

**విజయ శంఖారావ సభల్లో సీఎం కేసీఆర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ అభివృద్ధే నినాదంగా బీఆర్ ఎస్ ముందుకు సాగుతోందని బీఆర్ ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. విజయ శంఖారావం సభల్లో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ నియోజకవర్గంతోపాటు వర్ధన్నపేట నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్యలో కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు పడ్డ గోసను వివరించారు. మరో సారి వారికి అవకాశం ఇచ్చి మోసపోవద్దని పిలుపు నిచ్చారు. ఇక్కడ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రపంచ వ్యాప్తంగా ఆదరణకు గురవుతున్నాయి. ఎలక్షన్ కోసమని సంక్షేమ పథకాలు పెట్టలేదు. ప్రభుత్వ సంపద ప్రజలకు పంచాలన్న లక్ష్యంతో మన ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంటూ సంక్షేమ పథకాలకు చెల్లించే మొత్తాన్ని కూడా పెంచుకుంటూ వచ్చామన్నారు. రైతు బంధు పథకాన్ని యునెస్కో గొప్పగా పొగిడింది. గతంలో 12 వేలు ఇచ్చుకున్న రైతు బంధును క్రమేణా రూ.16వేలకు పెంచుకుందాం. అలాగే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం మొత్తాన్ని కూడా పెంచుకున్నాం. మార్చినుంచి ఆసరా పింఛన్లను దశల వారీగా రూ.5వేలకు పెంచుకుందాం. గిరిజన బిడ్డల కోసం గురుకుల పాఠశాలలు పెట్టుకున్నాం. విద్యా సంస్థలు చాలా వస్తాయి. అద్భుతమైన అభివృద్ధి సాధిస్తున్నాం. ఇది ఇలాగే కొనసాగాలంటే బీఆర్ ఎస్ ను మరోసారి ఆదరించాలన్నారు.

### చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చా..

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 24 ఏండ్ల క్రితం ఈ జెండా ఎత్తి, ఉద్యమాన్ని పిడికెడు మందితో ప్రారంభించుకున్నామని కేసీఆర్ తెలిపారు. ఉద్యమ ప్రారంభంలో చాలా అవమానాలు, అవహేళనలు చేశారు. తెలంగాణ ఎట్ల వస్తది.. సాధ్యం కాదు.. కేసీఆర్ బక్క పలచనోడు ఎవడో పిసికి చంపేస్తడు అని మాట్లాడుకున్నారు. కానీ 14, 15 ఏండ్ల పోరాటం తర్వాత యావత్ తెలంగాణ ఒక ఉప్పెన అయి కదిలితే దేశ రాజకీయ పరిస్థితి తలవంచి తెలంగాణ ఇచ్చిందని కేసీఆర్ పేర్కొన్నారు. మరోసారి కాంగ్రెస్ ధోకా చేయాలని చూసింది. కానీ కేసీఆర్ శవయాత్రనా..తెలంగాణ జైత్రయాత్రనా అని పిలుపునిచ్చా..చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చానంటూ ప్రకటించారు.

### బంగాళాఖాతంలో కలుపాలి..

ధరణితో రైతుల కష్టాలు తీరాయి. ఇప్పుడు ఏ పంచాయితీలు లేవు. ధరణితోనే రైతు బంధు పథకంగా వచ్చే డబ్బులు నేరుగా వారి ఖాతాలోనే జమ అవుతున్నాయి. రైతులు ఎవరైనా ఆపత్కాలంలో మరణిస్తే వారి ఖాతాలోనే నేరుగా రూ.5లక్షల బీమో సొమ్ము జమ అవుతోంది. అదే ధరణి లేకపోతే రైతుల ఖాతలు ఎక్కడినుంచి ఉంటాయి. డబ్బులు ఎలా వస్తాయంటూ కేసీఆర్ ప్రశ్నించారు. ధరణి వద్దనే వారిని బంగాళాకాతంలో కలుపాలంటూ పిలుపునిచ్చారు. రైతు బీమా తరహా లోనే రాష్ట్రంలోని 33 లక్షల కుటుంబాలకు బీమా చేయాలని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టామన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునేలా దీనిని రూపొందించామన్నారు. ధరణి తీసేస్తే పైరవీ కారులు, బోకర్లు జమ అయితరు. రూ.10వేలు వచ్చే రైతు బంధులో మూడు, నాలుగు వేలు పైరవీ కారులు, లంచగొండులకే సమర్పించాల్సి వస్తుంది. ఇలా స్వార్థం కోసం పథకాలను వద్దనే వారిపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. నిజా నిజాలు తెలుసుకొని ఓటు వేయాలి. బీఆర్ ఎస్ సర్కార్ వస్తేనే అందరికీ మేలు జరుగుతుందన్నది గుర్తించాలని కేసీఆర్ కోరారు.

### బుద్ధి చెప్పాలి..

రైతు బంధు వద్దనే వారికి బుద్ధి చెప్పాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. యావత్ భారత దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్నది మనమే అంటూ గొప్పగా చెప్పారు. నేను వ్యవసాయం చేస్తున్న కాబట్టి రైతు కష్టం నాకు తెలుసు. ఎరువుల కోసం గతంలో మాదిరిగా క్యూ కట్టాల్సిన అవసరం లేదు. ఎప్పుడు కావాలంటూ అప్పుడు పుష్కలంగా ఎరువులు లభిస్తున్నాయి. కల్తీ విత్తనాల బాధ తప్పింది. అవి అమ్మితే జైలుకే పంపుతున్నాం. పండించిన వడ్లను ప్రభుత్వమే కొంటుంది. పైసలు మీ అకౌంట్ లోనే నేరుగా జమ అవుతున్నాయి. రైతు బందు నేరుగా మీ ఖాతాలోనే వచ్చి చేరుతోంది. ప్రమాద వశాత్తు రైతు మృతి చెందితే పది, పదిహేను రోజుల్లో వారి ఖాతాలోనే రైతు బీమాను జమ చేస్తున్నామన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చామన్నారు. పోడు ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైన వారిపై ఉన్న కేసులు ఎత్తివేశామని కేసీఆర్ ప్రకటించారు.

### మూడు గంటల కరెంటు చాలా..

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకు పోతున్నామని కేసీఆర్ వెల్లడించారు. ఏ వర్గాన్ని వదిలిపెట్టలేదన్నారు. కొందరు అవాకులు, చెవాకులు చెబుతారంటూ మండి పడ్డారు. తెలంగాణ గురించి పట్టిపులేని వరే కొత్తగా పుట్టుకొచ్చి అబద్ధాలు, అసత్యాలను చెబుతున్నారన్నారు. కొందరు రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందంటూ ప్రకటిస్తున్నారని, ఇది సాధ్యపడుతుందా అంటూ ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ కావాలనే వారు చేతులెత్తాలంటూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. గతంలో ఎస్సారెస్పీ కాలువలో పెద్ద పెద్ద చెట్లు మొలిచాయని గుర్తు చేశారు. అలాంటి కాలువలను బాగుచేసుకున్నాం. దేవాదుల నుంచి నీరు తెచ్చుకొని మూడు పంటలు పండిస్తున్నామని గుర్తు చేశారు.

### అరూరి, శంకర్ నాయక్ విజయం ఖాయమైంది..

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ విజయం ఖాయమైందని కేసీఆర్ ప్రకటించారు. శుక్రవారం నిర్వహించిన వీరి నియోజకవర్గంలో నిర్వహించిన విజయ శంఖారావ సభలకు పెద్ద మొత్తంలో జనం తరలి రావడం వారి విజయానికి సంకేతమన్నారు. గతంలో అరూరిని 40వేలు, 60 వేల మెజార్టీతో గెలిపించారు..ఇప్పుడు మెజారిటీ లక్ష దాటాలంటూ సూచించారు. అరూరి కొట్లాడి ఇటీవల రూ.169కోట్లు తెచ్చి తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్నారు. శార్ట్ కట్ అవలంభించేవారు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. నేరుగా గెలిచే దమ్ములేనోళ్లే అసత్యపు ప్రచారాలు చేస్తుంటారన్నారు. రింగురోడ్డు పూలింగ్ లేదు. ఎవరికి నష్టం చేయమంటూ కేసీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

### మహబూబాబాద్‌లో..

మహబూబాబాద్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ, అందులో ప్రజలే గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. మాయ చేసేవారిని గెలిపించవద్దని కోరారు. గత రెండు దఫాలుగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను గెలిపించుకున్నారని, అద్భుతమైన ప్రగతి చూస్తున్నారని అన్నారు. మహబూబాబాద్‌కు పరిశ్రమలు కూడా రావాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ కోరారని అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదని గుర్తు చేశారు. పక్కన కర్ణాటకలో కూడా 24 గంటల కరెంటు హామీ ఇచ్చి ఇప్పుడక్కడ పొలాలు ఎండబెడుతున్నారని విమర్శించారు. అనేక తండాలు నేడు గ్రామ పంచాయతీలుగా మారాయన్నారు. ఎవరి వైఖరి ఏంటో గ్రహించి ఓటింగ్ లో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. ఇది చైతన్యమున్న ప్రాంతం. నీతి, నిజాయితీ, చిత్త శుద్ధితో ప్రజలకోసం కులం లేకుండా, మతం లేకుండా సర్వజనుల సంక్షేమం కోసం పనిచేసే వారినే గెలిపించాలని కోరారు. డబ్బు కట్టలు, అహంకారంతో వచ్చేవారిని అడుగు పెట్టనీయొద్దన్నారు. తెలంగాణ వచ్చింది కాబట్టి మహబూబాబాద్ జిల్లా అయింది. ఇప్పుడు రూపురేఖలే మారిపోయాయి. గిరిజన ప్రాంతం..వెనుకబడిన ప్రాంతం నేడు ఎంతో అభివృద్ధి సాధిస్తోంది. కొన్ని ఫలితాలు మీరు చూస్తున్నారు. శ్రీరాం సాగర్ నీళ్లు వస్తాయా..అన్నోళ్ల నోళ్లు మూయించాం. అద్భుతమైన పంటలు పండుతున్నాయి. ధనలక్ష్మి, ధాన్యలక్ష్మిగా మహబూబాబాద్ కళకలాడుతోందని కేసీఆర్ అన్నారు.









# ప్రజల సొమ్మును గోదావరి పాలు చేసిన బీఆర్ఎస్

## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్న చల్లా ధర్మరెడ్డి జాగ్రత్త అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి హెచ్చరించారు. శుక్రవారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డి తనకు సమానమైన వ్యక్తి పోటీలో లేడని అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నాడని, చల్లా ధర్మారెడ్డిని ఢీకొట్టేందుకు ఇప్పుడు బీజేపీ ఉందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఎన్నికలలో మీకు బీజేపీ సహకరిస్తేనే ఎమ్మెల్యేగా గెలుపొందావని, 2018 ఎన్నికలలో కొండా సురేఖ చివరి నిమిషంలో పరకాలకు రావడంతో గెలిచిన విషయం మర్చిపోవద్దని హెచ్చరించారు. ఎంతోమంది రాజకీయ అనుభవజ్ఞులు ఎన్నికల్లో ఏదో ఒకసారి ఓడిపోవడం తప్పదని, అలాంటి వారి కంటే నీవేమైనా గొప్పవాడివా అని ప్రశ్నించారు. పరకాల మున్సిపల్ ఎన్నికలలో నీవు నిలబెట్టిన కౌన్సిలర్లు ఏ రోజైనా గెలిచారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం లక్ష్మీ బ్యారేజ్ పిల్లర్ కుంగడం విద్రోహ చర్య అని తప్పులను కప్పి పుచ్చుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వరల్డ్ వండర్ గా చెప్పుకున్న వారు ఇప్పుడు వరల్డ్ బ్లండర్ గా తయారైందని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు రీ డిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్పు చేసి 80,000 కోట్లకు ఎస్టిమేట్ పెంచి మళ్లీ తదనంతరం లక్ష 30వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరు మేఘనాథ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతిలాలు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు దంచనాల సత్యనారాయణ, భాస్కరాచారి, పిట్ట వీరస్వామి, దుబాసి వెంకటస్వామి, బలబద్ర రాజు, మంద రామేశ్వర్, మాజీ వార్డు మెంబర్ దారణ నారాయణదాసు, కానుగుల గోపినాథ్, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డ.. గులాబీ అడ్డా



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ బీఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీల సమావేశం శుక్రవారం నిర్వహించారు. 36, 37, 38, 39, 40, 42, 43 పోలింగ్ బూత్ కమిటీల సమావేశం పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ పట్టణ కమిటీ, అనుబంధ సంఘాల నాయకులు, సానుభూతిపరులు అందరితో కలిసి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పరకాల గడ్డ గులాబీ అడ్డా అని అన్నారు. ఎవ్వరు చేయని అభివృద్ధి చల్లా ధర్మారెడ్డి చేశారని, గత పాలకులు ఏమీ చేసారో ప్రజలు గమనించాలని కోరారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చల్లా ధర్మారెడ్డిదే గెలుపన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పరకాల పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, రేగురి విజయపాల్ రెడ్డి, నిప్పాని సత్యనారాయణ, బండి సారంగపాణి, చందుపట్ల రమణ రెడ్డి, పావుశెట్టి వెంకన్న, మెరుగు శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్, అడప రాము, చందుపట్ల సుజాత తిరుపతి రెడ్డి, నాయకులు నల్లేల్ల లింగమూర్తి, కందుకూరి వేణు గోపాల్, చందుపట్ల రాజేందర్ రెడ్డి, జాఫర్ రిజవి, నక్క చిరంజీవి, డుంపేటి నాగరాజు, తంగళ్లపెల్లి సత్యమూర్తి, బెజ్జంకి కరుణాకర్, బుస్సా భద్రయ్య, సుధమల్ల రమేష్, దుప్పటి సాంబశివుడు, చెరుకు సుధాకర్, బండి నరేష్, మార్త విక్రమ్, ఉడుత సుమన్, అడపా రఘుపతి, బొచ్చు శ్రీను, రావుల స్వామి, పోషణపెల్లి నాగరాజ్ పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండల జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో తెలంగాణ మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్ మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు బలోపేతానికి అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను, మండల కమిటీలను, జిల్లా కమిటీలను పటిష్టంగా చేయడం జరిగిందన్నారు. మాలలందరూ ఐక్యంగా మాలల హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల రమేష్, మండల ఉపాధ్యక్షుడు మయ్య రాంబాబు, మండల అద్దంకి యువసేన అధ్యక్షుడు బాణాల సంజీవ, నెల్లికుదురు గ్రామ అధ్యక్షుడు బూర్గుల రజని కుమార్, మండల నాయకులు గాజుల ఉప్పలయ్య, జంజిరాల రమేష్, గార వెంకన్న, గార రామచంద్రు, బోటుమంచి యాకయ్య, గార అనిల్, బచ్చు సత్తయ్య, గాజుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కుటుంబాలకు అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** పార్టీలో ఉంటూ పార్టీకోసం పనిచేస్తూ అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో వివిధ కారణాలతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని ధర్మారం, రామకృష్ణాపూర్, కంఠాత్మకూర్, నర్సక్కపల్లి గ్రామాల బీఆర్ఎస్ గ్రామ కమిటీల అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు)మాట్లాడుతూ త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డిని ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు వివరించే విధంగా సమయాత్తం కావాలని అన్నారు. అనంతరం బూత్ కన్వీనర్, కో కన్వీనర్, మెంబర్స్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు బొల్లె భిక్షపతి, కోడెపాక కరుణాకర్, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి, బీముడి నాగిరెడ్డి, నందికొండ జయపాల్ రెడ్డి, సుధాటి వెంకటేశ్వర్ రావు, పర్నెం తిరుపతి రెడ్డి, గోల్కొండ సదానందం, తిప్పర్తి సాంబశివ రెడ్డి, పాడి ప్రతాప్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సూరాబు శ్రీకాంత్, నడికూడ మండల బీఆర్ఎస్ వీ అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ దోమ పవన్, బీఆర్ఎస్ వీ సీనియర్ నాయకులు గుడికందుల శివ, నాలుగు గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామకమిటీల అధ్యక్ష,కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాల సునీల్ చారి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గల కేంబ్రిడ్జ్ పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా విద్యా ప్రమాణాలను పాటించకుండా పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ యథేచ్ఛగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు విద్యా ప్రమాణాలలో ఏ ఒక్కటి కూడా పాటించకుండా జీవో 1, 41, 91లను బేఖాతారు చేస్తూ విద్యార్థుల కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు సరిగా లేకుండా నడిపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆమోదం లేకపోయిన కేంబ్రిడ్జ్ కు ముందు ఏ1 అని ప్రచురిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఫీజుల రూపంలో వేలాది రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు. అదే విధంగా అసలు ఆమోదం లేకపోయినప్పటికీ పాఠశాల నిర్వహిస్తూ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా తయారు చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో బోధించే సిబ్బందికి కనీస విద్యార్హతలు లేకపోయినా వారితో పాఠశాల నిర్వహిస్తూ విధ్యా ప్రమాణాలను తుంగలో తొక్కడమే కాకుండా విద్యార్థులు రవాణా చేయడానికి రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ లేకుండా నడిపిస్తూ విద్యార్థుల జీవితాలతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని పాఠశాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని అక్కంపేట గ్రామంలో ఓరుగల్లు వీర వనితలు సమ్మక్క, సారలమ్మ గద్దెల దర్శన అనంతరం మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో బీజేపీ గడపగడపకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా బీజేపీ నేత డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజ్ పొంగడం ప్రతిపక్షాల కుట్ర అని చల్లా ధర్మారెడ్డి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. తనంత బలవంతుడు లేడని విర్రవీగుతున్న చల్లా ధర్మారెడ్డికి బుద్ధి చెప్పేందుకు బడుగు బలహీన వర్గాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ తిరుగుబాటు చేస్తుంటే చల్లాధర్మ రెడ్డి మతి పోయి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. పోలీసులు లేకుండా ఒక దళిత వాడకు పోయి చూడు నీ సంగతి తెలుస్తదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ఆర్టీఐ జిల్లా కన్వీనర్ ఎదు లాపురం శ్రవణ్ కుమార్, మండలప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మాడిశెట్టి రవీందర్, అగ్రంపహాడ్ మాజీ సర్పంచి గుల్లపల్లి వెంకటేశ్వర్లు , పూజారి సత్యనారాయణ, పైడి ఆచార్య, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఊగా సాయి కృష్ణ మండల ఉపాధ్యక్షుడు గట్టు వేణు, మండల కార్యదర్శులు, రవ్వ శివప్రసాద్, జిట్టే మధు, భయ్యా పైడి, బూత్ అధ్యక్షులు వేముల సురేష్, పెల్లి సుమన్, కొత్తపెల్లి రాజు, కొమ్ముల భద్రయ్య, పోగుల యాదగిరి, మాదాసి రాజేష్, పిట్టల రమేష్, సుధీర్, అక్కంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలియజేశారు. శుక్రవారం నడికూడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 100మందికి పైగా ఆయా పార్టీలకు రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రతిపక్షాల్లో గుబులు మొదలైందన్నారు. ఆసరా పింఛన్లు రూ.3వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ రూ.6వేలకు పెంపు, ప్రతి మహిళకు రూ.3వేల పింఛన్, 400రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ.15లక్షలకు పెంపు, రైతు బంధు 16వేల రూపాయలకు పెంపు, తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్నబియ్యంతో పాటు రూ.5లక్షల బీమా సౌకర్యం, మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే అమలవుతాయన్నారు. గత పాలకుల హయాంలో పరకాల అభివృద్ధికి నోచుకోలేదని, గడిచిన 9ఏండ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచామన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని, పరకాలలో సైతం గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులను నింపారన్నారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, 60గ్యారంటీలు ఇచ్చినా చెయ్యికి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో



కిన్నెర కుమారస్వామి, సీహెచ్ రాజుకుమార్, రాజు, రెడ్డి రవీందర్, కిన్నెర రాజు, సీహెచ్ వెంకటేశ్వర్లు, జంగిలి శ్రీకాంత్, కిన్నెర సూరయ్య, గోనెల శ్రీను, ఆకుల కళ్యాణ్, కిన్నెర నాగరాజు, తాళ్ల సమ్మయ్య, ఈర్ల సమ్మయ్య, కిన్నెర సారయ్య, గొడిశాల రామకృష్ణ, కిన్నెర దేవేందర్, సంపత్, కేశవ్, ఆలేటి సుభాష్, అల్లి పరమేష్, కిన్నెర రాజకుమార్, గోపగాని రాజు, తాళ్ల సమ్మయ్య, గోనెల మహేష్, తాళ్ల దేవేందర్, గోనెల రాజేందర్, అల్లం యాకయ్య, బోగిని రాజయ్య, తాళ్ల రమేష్, కుక్కల రమేష్, రావుల రాజు, తాళ్ల రాజు, తాళ్ల సారంగం, కిన్నెర అంజి, ఎం రాజు, జగన్నాథుల జంపయ్య, బుర్ర శ్రీను, కిన్నెర ప్రశాంత్, ఈర్ల మధుకర్, కిన్నెర కుమారస్వామిలతో పాటు 50మందికి పైగా చేరారు. ఈ కార్యకమంలో సర్పంచ్ ఊర రవీందర్ రావు, ఉప సర్పంచ్ కిన్నెర మణి, సొసైటీ డైరెక్టర్ ఊర సతీష్ రావు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు వీర్ల మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ఎల్లాయగూడెం కాలనీ నెంబర్ 2 మాధవ నగర్ కాలనీ నుంచి 40 కుటుంబాలు, బోడ మాణిక్యం తండా గ్రామ పంచాయతీ రావుజ్య తండా నుంచి 21కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు శ్రవణ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

### కార్పొరేటర్ సంకు నర్సింగరావు



**వరంగల్ వాయిస్, కాజీపేట :** నగరంలోని కాజీపేట బాపూజీ నగర్ 47వ డివిజన్ లోని 151 బూత్ లో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కరపత్రాలు ఇంటింటికి అందజేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు పాల్గొని మాట్లాడుతూ కేసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు, దాస్యం వినయ్ భాస్కర్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనకరాజు, 47వ డివిజన్ ఇంచార్జ్ బోడ దశరథం, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, మర్యాల కృష్ణ, తండమల్ల వేణు, గబ్బెటి శ్రీనివాస్, పసునూరి మనోహర్, దువ్వ నరేష్, మైలారం శంకర్, సిల్వేరి విజయ భాస్కర్, పోతుల సాంబయ్య, పప్పుల గోవర్ధన్, బొట్టు రాజు, భద్రయ్య రాబర్ట్, బరాబరి శ్రీకాంత్, దార్ల రాజకుమార్, జానపట్ల యాదగిరి, బరాబరి ఉప్పల్ రావు, నర్సింగ్ రావు, రాజేందర్, రాజ్ కుమార్, సాయి, మిట్టు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష మేరకే మంథని నుంచి పోటీ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** ప్రజల ఆకాంక్ష మేరకే రానున్న ఎన్నికల్లో మంథని నియోజక వర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు మాజీ మావోయిస్ట్ బందారపు మల్లయ్య అలియాస్ చంద్రన్న పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అడవుల్లో ప్రజల క్షేమం కోసమే పోరాడామని, ఇప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం చట్ట సభల వేదికగా పోరాడుతామన్నారు. మంథని నియోజక వర్గం అన్ని రంగాల్లో వెనకబడిందని, ఒక నాయకుడికి ఎన్నికల అప్పుడే ప్రజలు గుర్తుకు వస్తే, మరో నాయకుడు మంథని నియోజక వర్గాన్ని వేలకోట్ల రూపాయలకు తాకట్టు పెట్టాడని ఆరోపించారు. మంథని నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలో నిలుస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడి సుదర్శన్, రామగుండం ఎన్ సీపీ ఇంఛార్జి బుర్ర శివ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్, నాయకులు బొమ్మ బాపు రెడ్డి, యాదండ్ల గట్టయ్య, అడుప శంకరయ్య, బండం సత్యనారాయణ, అడుప సయేందర్, ఐత సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలలో గొడవలు జరిగితే ఖబర్దార్

### ఎస్సై అభినవ్ హెచ్చరిక



**వరంగల్ వాయిస్, కాటారం:** రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో గొడవలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కాటారం ఎస్సై అభినవ్ హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. గతంలో జరిగిన ఎన్నికల గొడవలలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గత ఎన్నికలలో గొడవలకు బాధ్యులైన వారిని తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై అభినవ్ వెల్లడించారు.

## బెటాలియన్ పోలీస్ సిబ్బంది బైక్ ర్యాలీ



**వరంగల్ వాయిస్, మామునూరు :** అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని గురువారం నాలుగు, ఐదో బెటాలియన్ సంయుక్తంగా హెల్మెట్ ధరించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కమాండెంట్ డి శివ ప్రసాద్ రెడ్డి స్వయంగా బైక్ నడిపి ప్రారంభించారు. అనంతరం అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి ర్యాలీని ముందుండి నడిపించారు. ర్యాలీ ఫోర్త్ బెటాలియన్ క్రీడా మైదానంలో స్టార్ట్ అయి నాయుడు పంపు, లక్ష్మీపురం, పెన్షన్పూర్, మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ తలభాగం ఎంతో సున్నితమైందని రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా మృతి చెందుతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు. అసిస్టెంట్ కమాండెంట్లు రాంబాబు, వేణుగోపాల్ రెడ్డి, సోమనా, 4, 5వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా

### కాంగ్రెస్ నేత సింగపురం ఇందిర



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** స్టేషన్ ఘన్ పూర్ స్థానిక లీడర్ కుఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని, తనకు ఓటేసి గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం మండల గూడెం మేకల గట్టు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు, కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం అభివృద్ధి మరింత చెందాలంటే స్థానికురాలైన తనకు ఒకసారి అవకాశం ఇస్తే దేశంలోనే ఘన్ పూర్ ను పదో స్థానంలో ఉండే విధంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కడియం శ్రీహరి ఎన్ కౌంటర్ల సృష్టికర్త అని, ఆయన మండలం పర్వతగిరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, జడ్పీటీసీ మాజీ సభ్యులు లింగాల జగదీష్, చంద్ర రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, లింగాజి కోల రవి, గాదె రమేష్ పటేల్, మేకల వరలక్ష్మి, నరేందర్, తోటకూర రమేష్, క్రాంతి కుమార్, భిక్షపతి నాయక్, మండలంలోని తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి నరకాసుర వధ ఉత్సవాలకు సహకరించాలి

### కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దీపావళి పండుగ సందర్భంగా నిర్వహించే నరకాసుర వధ ఉత్సవాలకు ఎన్నికల కోడ్ ను అనుసరించి తగు పనులు మహానగరపాలక సంస్థ నుంచి చేపడతామని కమిషనర్ షేక్ రిజ్వాన బాషా తెలిపారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి శుక్రవారం కమిషనర్ షేక్ రిజ్వానా బాషకు బొకే అందజేసి వినతి పత్రం ఇచ్చారు. గత 20ఏళ్ల నుంచి నరకాసుర వధ ఉత్సవాలు చేపడుతున్నామని, గత సంవత్సరం ఉర్సు గుట్ట వద్ద మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ అలంకరణ, మైక్ సౌండ్ సిస్,టం బ్యారికేడ్, ఎల్ఈడీలు, టెంటు, కుర్చీలు, స్టేజి అలంకరణ, పారిశుద్ధం మంచినీటి సౌకర్యాలు కల్పించారని, అలాగే ఈసారి కూడా కల్పించాలని మరుపల్ల రవి కమిషనర్ ను కోరారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా కొన్ని పనులు చేయలేకపోతున్నామని, మీరు అడిగిన విన్నపాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ సభ్యులు కనుకుంట్ల రవి, అవునూరి రామ్మూర్తి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, మాటేటి శ్యామ్, వంగరి సురేష్, దూడ కొమురెల్లి, అన్న కుమారస్వామి, కుడికాల సాంబశివరావు, తవుటం నరసింహ, కొమ్ము రాజులు ఉన్నారు

## తూర్పులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా రోజురోజుకు పెద్ద ఎత్తున చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగా నియోజకవర్గంలోని 20వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు చిమ్మని సంతోష్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఇగ్బాల్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి సుమారు 30మంది శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సారథ్యంలో నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధికి ఆకర్షితులైన వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, రాబోవు ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గాన గులాబీ జెండా ఎగరేసి కేసీఆర్ హ్యాట్రిక్ సాధించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో చిన్న, వంశీ కృష్ణ, సోమాజి నరేష్, లడ్డు శేఖర్, హరీష్, శివ, రాజేష్, భరత్, రవి, శ్రీనివాస్, వినయ్, వంశీ, యుగంధర్, సల్మాన, సాహిల్, ఇస్మాయిల్, ఇబ్రహీం, గౌస్ పాషా, ఫుర్కాన్, ఆమన్, ఉస్మాన్, యాసిన్, ఇషాన్క్, ససర్, సమీర్, ఆఫ్రోజ్, చోటు, రెహమాన్ తదితరులు పార్టీలో చేరారు.

## నవంబరు 5న మాదిగల యుద్ధభేరి



**వరగల్ వాయిస్, రేగొండ :** ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపు మేరకు నవంబరు 5న ఇందిరా పార్క్ లో జరగబోయే మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని చిలువెరు రమేష్ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు చిలువేరు రమేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల యుద్ధభేరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శాస్త్రాల తిరుపతి మాదిగ, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగలు హాజరై మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయమైన వాటా కోసం పోరాడుదాం రండి అంటూ పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతి పల్లె నుంచి ప్రతి గల్లి వరకు మాదిగ, మాదిగ ఉప కులాలు భారీ ఎత్తున హాజరై ఈ సభను విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు రత్న అశోక్ మాదిగ, ఉపాధ్యక్షుడు తనుగుల భద్రయ్య మాదిగ, గోపురాజు, తనుగుల పవన్, పెండేల రాకేష్, రేగొండ గ్రామ రెంటాల చిరంజీవి, రెంటాల వెంకటస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపించండి.. అభివృద్ధి చేస్తా

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల పరిధిలోని జానకిపురం, క్యాతంపల్లి, కేశనగర్ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత సాయి ఆత్మీయ సమ్మేళనం లో స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధి, అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు అనేక సంక్షేమ పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అమలు చేసినట్లయితే స్టేషన్ ఘనపూర్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకుంటానని అని కాంగ్రెస్ కు కడియం శ్రీహరి సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రాజస్థాన్, కర్ణాటక, ఝూర?ండ్, మిజోరంలో తెలంగాణలో అమలవుతున్నటువంటి ఏ ఒక సంక్షేమ పథకాలు అమలు చేస్తలేవన్నారు. కేసీఆర్ తెలంగాణలో ప్రతి పౌరుడికి రూ.15లక్షల ఆరోగ్య బీమా అమలు చేసే విధంగా బీఆర్ఎస్ పార్టీ మానిఫెస్టో లో రూపొందించారని తెలిపారు. స్టేషణ్ ఘన్ పూర్ లో 1994 నుంచి 10సంవత్సరాలలో నేను చేసిన అభివృద్ధి పనులే నేటికి ఎక్కడ చూసినా కబడుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ చూసినా పచ్చని పొలాలతో దేశానికి అన్నం పెట్టే విధంగా వ్యవసాయం అభివృద్ధి చెందిందని తెలిపారు. నేను రూపకల్పన చేసిన దేవాదుల ప్రాజెక్టు స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్ లోని అనేక ప్రాంతాలలో మిషన్ భగీరథ తాగునీరు, సాగునీరు అందుతుందన్నారు.

## కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

### నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయా లు వదిలేస్తానని, రేపు ఉదయం ఎనిమిది గంటలకు భద్రకాళి దేవాలయం వద్దకు కుటుంబ సభ్యులతో వస్తా, వినయ్ భాస్కర్ కూడా కుటుంబ సభ్యులతో వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు. 37సంవత్సరాల రాజకీయ జీవితంలో మొదటిసారి అవకాశం రాబోతుందని, ఏనాడు ఒక్క తప్పు చేయలేదని, అవకాశం వస్తుందంటే నిజస్వరూపాలు బయటపడుతున్నాయని అన్నారు. రాజకీయాల మీద విరక్తి చెందేలా కుట్రలు చేస్తున్నారని, వినయ్ భాస్కర్ ఎన్ని కేసులు మోపిన నిలదొక్కుకున్నాను. ఇప్పుడు రాజేందర్ రెడ్డి అమ్ముడు పోతాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయా లు వదిలేస్తానన్నారు. డబ్బులు తీసుకున్నట్లు, ఇతర పార్టీలకు అమ్ముడుపోయానని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని, నువ్వు మగాడివి అయితే నిరూపించు,లేకుంటే నువ్వు ఎన్ని కబ్జాలు చేసావో నేను నిరూపిస్తానన్నారు. మనిషి పుట్టుక పుడితే అక్కడికి వచ్చి నిరూపించాలన్నారు. నాపై మర్డర్ కేసు పెట్టి నన్ను, నా కుటుంబాన్ని రెండు నెలలు చాలా ఇబ్బందులు పెట్టారు. ప్రతిపక్షాల గొంతు నొక్కుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2014లోనే చెడ్డి గ్యాంగ్ తరహాలో రాష్ట్రానికి వచ్చారు. మా దాంట్లో కొంతమంది దుర్మార్గులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మళ్లీ అమ్ముడు పోతాడు అంటూ సెల్ ఫోన్ లో మా వాళ్లే కొంతమంది సందేశాలు పంపిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థుల తో చర్చించి ఎవరు కబ్జా చేశారు అక్కడే తేల్చుకుందామని, నాపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. గత ఎన్నికల్లో రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్చుల కోసం కొంత ఇచ్చారు. రాఘవరెడ్డి 30సంవత్సరాల నుంచి నాకు పరిచయం, రెండు చేతులు జోడించి అడిగా నాకు సహకరించమని, ఆయన కూడా ఎవరికి టికెట్ వచ్చిన గెలిపించుకుంటామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొ రేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ ఎంపీ ఆనంద్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఐఎన్ టీయూసీ చైర్మన్ కూర వెంకట్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ డాక్టర్ పి.రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్ట్ మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అలువాల కార్తీక్, ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, జిల్లా డాక్టర్ర సెల్ల్ అధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్, మున్నీసా బేగం, పులి రాజు, బొంత సారంగం, ఎర్ర మహేందర్, ఇప్ప శ్రీకాంత్, నాయిని లక్ష్మా రెడ్డి, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై కాంగ్రెస్ కపట ప్రేమ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** తెలంగాణ రైతులపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ, కపట ప్రేమ చూపిస్తుందని బీఆర్ఎస్ మానుకోట జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి మండలాధ్యక్షుడు తోట లాలయ్య, మండల కన్వీనర్ ముండ్ల రమేష్, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ లు అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు, రైతు బంధు ఆపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు పై నిరసనగా కురవి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనమన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు, పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంటే జీర్ణించుకోని కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతులను గోస పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, గుడిబోయిన రాంచంద్రయ్య, నూతక్కి నరసింహా రావు, మేక నాగిరెడ్డి, బానోత్ తుకారాం నాయక్, గార్లపాటి భరద్వాజ రెడ్డి, తోట రమేష్, ఎంపీటీసీలు భోజ్యా నాయక్, చిన్నం భాస్కర్, భరత్, విజయ్, గణేష్, మల్లికార్జున్, భద్రయ్య, వినోద్, మల్లయ్య, రవి, ప్రసాద్, రపేల, వీరన్న, కృష్ణ, రామకృష్ణ, యుగేందర్, వెంకన్న, వీరన్న, సుందర్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి సమీక్ష సమావేశం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలో డివిజన్ స్థాయిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు, పల్లె దవఖానా డాక్టర్, సూపర్ వైజర్లతో శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్దేశిత లక్ష్యాలు చేరుకోలేకపోడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మాతా, శిశు, సంరక్షణ , కుష్టు, టీబీ, మలేరియా, ఆసుపత్రి ప్రసవాలు, పల్లె దావఖానా సమయ పాలన తదితర విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఇందులో డీఎంహెచ్ఓ డా.మురళీధర్, ఎంసీహెచ్ డా.బిందు, ఎన్ సీవీ బీడీసీ డా.సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. డా.బిందుశ్రీ, ఈ మునైజేషన్ గురించిన అవగాహన కల్పించారు. డా.మురళీధర్ క్షయ వ్యాధి లక్షణాలు, నివారణకు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. డా.సుధీర్ రెడ్డి మలేరియా, టైఫాయిడ్, డెంగీ, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే దోమల పెరుగుదల తగ్గుతుందని తెలిపారు. తొర్రూరు వైద్యాధికారులు, నెల్లికుదురు, దంతాలపల్లి, మరిపెడ, ఉగ్గంపల్లి వైద్య సిబ్బంది, మహబూబాబాద్ స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనపూర్ గడ్డమీద ఇందిర గెలుపు ఖాయం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డు వసంత కుమార్ మాట్లాడుతూ మాదిగలంతా ఏకమయ్యారని స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో మాదిగ అభ్యర్థిని తప్పక గెలిపించుకుంటారని, 60 నుంచి 70వేల ఓట్లు కేవలం మాదిగలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు ఖాయమని ఆయన అన్నారు. మెజారిటీ ఎక్కువగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఓట్లు కచ్చితంగా ఇందిరకే వేసి ఆమెను గెలిపించాలని ఆయన కోరారు. ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ భిక్షపతి మాట్లాడుతూ కడియం శ్రీహరిని అభివృద్ధి ప్రదాత అని అంటున్నారని, సీసీ రోడ్లు వేయగానే అభివృద్ధి జరగలేదని, మూడుసార్లు గెలిచిన అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. అభివృద్ధి జరగాలన్న అది కాంగ్రెస్ పార్టీతో, సింగపురం ఇందిరతో అది సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శుక్రవారం 27, అక్టోబర్ 2023
www.warangalvoice.net

# తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయం



**వరంగల్ వాయిస్, రేగొండ :** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాషాయ జెండా ఎగురుతుందని ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఎమ్మెల్సీ మాధవ రావు అన్నారు. రేగొండ మండలం కేంద్రంలో శుక్రవారం మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ బూత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్ర ప్రదేశ్ ఎమ్మెల్సీ మాధవ రావు, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి విచ్చేసి మాట్లాడారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన పైన ప్రజలు విసిగి వేసారని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పి భారతీయ జనతా పార్టీని గెలిపిస్తారని తెలిపారు. పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలు బూత్ స్థాయిలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న కేంద్ర సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఆ ఫలాలు గ్రామీణులకు అందేలా చూసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తకు ఉందన్నారు. మండలంలో భాజపాకు మంచి పట్టు ఉందని కార్యకర్తలు గ్రామస్థాయిలో విస్తృతంగా భారతీయ జనతా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామంలో, ప్రజల్లో చర్చించి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో, భూపాలపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని అన్నారు. ప్రతి కార్యకర్త సంఘటిత దీక్షతో పని చేసి గడప గడపకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలపాలని అన్నారు. తెలంగాణలో ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను కోరుకుంటున్నారని సూచించారు. కేసీఆర్ పాలన ప్రజలకు అనుకూలంగా కాకుండా, కుటుంబ అభివృద్ధి కోసమే జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, చదివు రాం చంద్ర రెడ్డి, జిల్లా నాయకులు చాడ రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య, రేగొండ సర్పంచ్ ఏడునూతుల నిషిధర్ రెడ్డి, అశోక్ రెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, యర్రం సదాశివుడు, సయ్యద్ గలిఫ్, పెండల రాజు, మనోహర్ పాల్గొన్నారు.

# ఐదు కిలోల ఎండు గంజాయి స్వాధీనం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు కాజీపేట రైల్వే స్టేషన్ పరిధిలో కాజీపేట ఎక్సైజ్ పోలీసులు ఐదు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఎలక్షన్ కోడ్ ను దృష్టిలో ఉంచుకొని కాజీపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం అందిన విశ్వాసనీయ సమాచారం ప్రకారం కాజీపేట రైల్వేస్టేషన్ లోని ఆటో స్టాండ్ పరిసర ప్రాంతాలలో సోదాలు నిర్వహించగా సుమారు ఐదు కిలోల ఎండు గంజాయి దొరికినట్లు ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రతి ఒక్క అంశం మీద కచ్చితమైన నిఘా ఏర్పాటు చేశామని మత్తు పదార్థాలు, గాంజా, అక్రమంగా మద్యం నిల్వ చేయడం, గుడుంబా అమ్మడం, రవాణా చేయడం, దంపులు ఇలాంటి వాటిపై పూర్తిగా దృష్టి సారించినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. అలాగే ఎవరైనా ఒకసారి ఎక్సైజ్ నేరాలలో పట్టుబడినట్లైతే సంబంధిత ఎమ్మార్వో ముందర బైండోవర్ చేయించి, తిరిగి అదే నేరంలో పట్టుపడితే ఆరు నెలలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే ఎవరైనా ఎక్సైజ్ నేరాలలో గనుక పట్టుబడినట్లయితే వారిపై చట్టరీత్యా కఠినంగా చర్యలు తీసుకుంటామని కాజీపేట ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై తిరుపతి అలాగే సిబ్బంది వీరమల్లు, వెంకట్ నారాయణ, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా పద్మశాలీలకు అన్యాయమే

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అన్ని పార్టీలు బీసీ కులాలకు తీవ్రమైన అన్యాయం చేశాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పులో పద్మశాలీల అధ్యక్షతన కోరుట్ల బంద్ కు నిరసనగా ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పద్మశాలి ఉమ్మడి జిల్లా కోర్డినటర్ వడ్నాల నరేందర్, కుసుమ సతీష్ బాబులు అయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బీసీల్లో కుల ప్రాతిపదికంగా టికెట్లు కేటాయిస్తామని చెప్పిన పార్టీలు తీరా సమయం వచ్చే వరకు మోసం చేశాయని ఆరోపించారు. సొంత పార్టీలకు ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో సైతం బలమైన బీసీ నాయకులను కాదని, ఇతర సంపన్న వర్గాలకు కేటాయించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కో నియోజకవర్గంలో 40వేలకుపై చిలుకు ఉన్న కులాల నాయకులకు అవకాశం కల్పించకుండా పార్టీలు మోసం చేశాయని అన్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, నిజామాబాద్ కార్వాన్, వరంగల్ తూర్పు, ఇలా చాలా నియోజకవర్గాల్లో పద్మశాలీలు అభ్యర్థులను గెలిపించుకునే మెజారిటీలో ఉన్నాయని అన్నారు. బీసీలు తమ తమ కులాలకు అన్యాయం చేసిన పార్టీలను అతః పాతాళంలోకి తొక్కాలని, అప్పుడే అన్ని పార్టీలకు బుద్ధి వస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో భైరీ శ్యాం సుందర్, మాచర్ల దీన్ దయాళ్, చిలువేరు రాజేందర్, మాచర్ల చిన్నారావు, ఆడెపు నగేష్, దుస్సా శివ, కుసుమ శ్రీను, కోట సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలి

## ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** యువత ఉద్యోగ, ఉపాధి అవకా శాల కోసం సమిష్టిగా ఉద్యమించాలని అఖిల భారత యవజన సమాఖ్య (ఏవైఎఫ్ఎస్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి పిలుపునిచ్చారు. ఏఐవైఎస్ మొదటి వరంగల్ జిల్లా మహాసభలు జిల్లా కేంద్రంలోని తమ్మర భవన్ శివనగర్ లో నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా డాక్టర్ సయ్యద్ వలీ ఉల్లా ఖాద్రి హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు పూర్తిగా విఫలం చెందారని విమర్శిం చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం యువత ఉపాధి కల్పనపై దృష్టి సారించలేదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో అక్టోబరు 29, 30 తేదీల్లో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అయితే అక్కయ్య, మస్కా సుధీర్ తో పాటు 21మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ బాధ్యతలు దండు లక్ష్మణ్ , ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదెల శరత్, ఫయాజ్, జగదీష్, భరత్, బత్తుల సుప్రియ, చంద్రశేఖర్, రాజు, భాస్కర్, అశోక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సోమిడిలో రావు పద్మ ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, కాజీపేట:** పట్టణంలోని 62వ డివిజన్ సోమిడిలో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి రావు పద్మ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే సమర్థమైన, స్వచ్ఛమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సామాజిక న్యాయం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, మాజీ మేయర్ రాజేశ్వరరావు, కోరబోయిన సాంబయ్య, కాగిత రాజ్ కుమార్ యాదవ్, మేకల శ్రావణ్ యాదవ్, సదానందం, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు భరత్, కందకట్ల సత్యనారాయణ, అర్చన, డాక్టర్ విజయలక్ష్మి, జీవన్, తిలక్ పాల్గొన్నారు.

# కల్లు గుడాలు, యాటతో దావతు యాడ బోయే కేసీఆర్

## ఎమ్మెల్యే నరేందర్ స్థానికతపై అనుమానాలు

## బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ లో పదేళ్ల క్రితం ముంపు ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని,పేదలకు సొంత ఇళ్లను ఏర్పాటు చేస్తామని చెప్పిన కేసీఆర్ తన పాలనలో నేటికీ పేదలకు పక్కా గృహాలు అందజేయలేకపోవడం గర్హనీయమని శుక్రవారం స్థానిక బీసీ నాయకులతో కలిసి వరంగల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ ఆరోపించారు. పదేళ్ల క్రితం ముంపు ప్రాంత పేద ప్రజలతో సొంత ఇంట్లో కల్లు గుడాలు యాటతో దావతు చేసుకుందామన్న కేసీఆర్ నేటికీ ఆ వాగ్దానాన్ని నెరవేర్చక పోవడమే కాక నేడు వరంగల్ తూర్పు ఎమ్మెల్యేతో పేదలు తలదాచుకోవడానికి జక్కలొద్దిలో వేసుకున్న గుడిసెలను అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోలీసుల చేత నిర్మూలించడం, అరెస్టులు చేయించడం, గుడిసె వాసులు తమ పార్టీలోనే చేరాలనడం, తమ జెండాలనే ఎత్తాలంటూ అహంకార పూరితంగా వ్యవహరించడం బీఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. భూకబ్జాలే తప్ప ఎమ్మెల్యే నరేందర్ హయాంలో పేదలకు ఒనగూరిందేమీ లేదన్నారు. వరంగల్ లో బీసీ నాయకత్వాన్ని అణగదొక్కుతున్న ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ స్థానికతపై, సామాజిక నేపథ్యంపై అనేక అనుమానాలున్నాయని దాసు సురేశ్ ఆరోపించారు.. పూర్తివివరాలను త్వరలోనే వరంగల్ ప్రజలకు తెలియజేస్తామన్నారు. అట్టడుగు వర్గాల సంపూర్ణ అభ్యున్నతే ప్రాతిపదికగా రాజకీయంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య చైతన్య సమితి అధ్యక్షుడు ఆకారపు మోహన్, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు దామర కొండ కొమరయ్య, బీసీ నాయకులు సాంబరాజు ప్రభాకర్, పనికెల శ్రీనివాస్, సంజయ్ చారి, సయ్యద్ యాహుబ్, కమర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ వాయిస్, జనగామ :** మండలంలోని షామీర్ పేట్ గ్రామంలో వానాకాలం 2023-24 సంవత్సరానికి సంబంధించి ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుహాసిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సీహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరి ధాన్యాన్ని తేమశాతం 17 శాతం ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, డీపీఎం రాజేంద్రప్రసాద్, తదితరులు ఉన్నారు.

# తేరా ఇష్క్.. ఆదా మేరా

## యానిమన్ నుంచి రెండో పాట లాంచ్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం యానిమల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ సోయగం రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం యానిమల్ నుంచి అంటూ సాగే రెండో పాటను లాంఛ్ చేశారు మేకర్స్. సిద్దార్థ్-గరిమా రాసిన ఈ పాటను శ్రేయాస్ పురానీ కంపోజిషన్‌లో పాపులర్ సింగర్ అర్జీత్ సింగ్ పాడాడు. ఆదా తేరా ఇష్క్.. ఆదా మేరా అంటూ అర్జీత్ సింగ్ మ్యాజికల్ వాయిస్‌తో సాగుతున్న ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యానిమల్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. హీరోహీరోయిన్లపై ఎమోషనల్‌గా సాగే ఈ పాటను హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేశారు. తండ్రీకొడుకుల రిలేషన్ షిప్ నేపథ్యంలో సాగునున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యానిమల్ పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యాక్షన్, రొమాన్స్, ప్రతీకారం, డ్రామా, థ్రిల్, సంగీతం.. ఇలా ప్రతీ ఎలిమెంట్‌తో సినిమా ఫుల్ మీల్స్‌లా ఉండనుందట. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.





# ఓటిటిలోకి పెద్దకాపు

కొత్తబంగారు లోకం, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, బ్రహ్మోత్సవం, ముకుంద వంటి కుటుంబ చిత్రాల దర్శకుడిగా మంచిపేరు సంపాదించిన శ్రీకాంత్ అడ్డాల తనదై శైలికి భిన్నంగా పూర్తి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీసిన పెద్దకాపు పార్ట్ 1 నెల రోజుల లోపే సైలెంట్‌గా డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చేసింది. ఎన్నో అంచనాల మధ్య సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చి నిరాశపర్చింది. అయితే తాజాగా ఈ చిత్రాన్ని ఓటీటీలో తీసుకువచ్చారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో శుక్రవారం నుంచి స్ట్రీమ్ అవుతున్నది. అఖండ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నిర్మాత మిర్యాల శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకు శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వం వహించగా నూతన నటులు విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాత్సవలు హీరోహీరోయిన్లుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. 198౦ దశకంలో ఆంధ్రలో ఎన్టీఆర్ పార్టీ స్థాపన, ఓ రెండు లంక గ్రామాలలో వర్గాల మధ్య ఆధిపత్యం కోసం జరిగిన రక్తపాతం చుట్టూ అల్లుకున్న కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది. దర్శకుడు ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించగా మొదటి భాగం పార్ట్1గా వినాయకచవితి సమయంలో విడుదల చేయగా అశించినంతగా ఫలితం ఇవ్వలేదు. అయితే ఈ క్రమంలో రెండో భాగం వచ్చేది లేనిది మేకర్స్ ఇప్పటివరకు ప్రకటించలేదు.



# వెడ్డింగ్ బెల్స్...

## ఇటలీకి పయనమైన వరుణ్.. లావణ్య

టాలీవుడ్ స్టార్స్ వరుణ్ తేజ్ కొణిదెల, లావణ్య త్రిపాఠివివాహ బంధంతో ఒక్కటి కాబోతున్న విషయం తెలిసిందే. జూన్‌లో అంగరంగ వైభవంగా ఎంగేజ్‌మెంట్ చేసుకున్న ఈ జంట.. నవంబర్ 1వ తేదీన ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేసుకున్నారు. ఈ వేడుకకు అల్లు, మెగా కుటుంబంతోపాటు అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరు కానున్నారని తెలిసింది. ఈ మేరకు పెళ్లికి మరో నాలుగు రోజులు మాత్రమే ఉండటంతో ఈ జంట ఇటలీ పయనమై వెళ్లింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కాబోయే కొత్త జంట కెమెరా కంటికి చిక్కింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. పెళ్లి తంతులో భాగంగా అక్టోబర్ 30వ తేదీన మెహందీ, హల్దీ వేడుకలు జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక 1వ తేదీన కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహ బంధంతో ఒక్కటికానున్నారు. అనంతరం నవంబర్ 5వ తేదీన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో వీరి వివాహ రిసెప్షన్ జరగనుంది. ఇక వీరి వెడ్డింగ్ కార్డ్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆరేళ్ల క్రితం వచ్చిన మిస్టర్ సినిమాలో తొలిసారి వరుణ్, లావణ్యలు కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఆ మరుసటి ఏడాది అంతరిక్షం సినిమాలో మరోసారి వీరిద్దరూ కలిసి నటించారు.



# ఎట్టకేలకు 'టిల్లు స్క్వేర్' విడుదల తేది ప్రకటన

కల్ట్ బ్లాక్‌బస్టర్ 'డీజే టిల్లు'లో టిల్లు వంటి గొప్ప వినోదాత్మక పాత్రతో స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగెడ్డ అలరించారు. సిద్ధుని టిల్లు పాత్రలో మరోసారి చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండటంతో, సిద్ధు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్‌ను రూపొందించాలని నిర్ణయించారు. వారు రెట్టింపు వినోదం మరియు మస్తీతో 'డీజే టిల్లు' సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' ప్రకటించారు. నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ, ఈ సినిమాను 2024 ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతున్నారు. 'టిల్లు స్క్వేర్"లో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్నారు. డీజే టిల్లులో నేహా శెట్టి పోషించిన రాధిక పాత్ర తరహాలో ఈ పాత్ర కూడా గుర్తుండిపోయేలా ఉంటుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ఇప్పటికే, ఈ సినిమా ప్రచార చిత్రాల్లో అనుపమ కనిపిస్తున్న తీరు పెద్ద చర్చనీయాంశంగా మారింది. రామ్ మిరియాల స్వరపరిచి, పాడిన 'టికెటే కొనకుండా...' అనే పాటను మేకర్స్ విడుదల చేయగా భారీ హిట్ అయ్యింది. 'టిల్లు స్క్వేర్' ఫిబ్రవరిలో విడుదల కానుంది.



# 5జీ ల్యాబ్ దక్కించుకున్న నిట్

## వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన ప్రధాని మోడీ



**వరంగల్ వాయిస్, వరంగల్ నిట్ :** డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ (డాట్ ), కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ చొరవతో 5జీ యూజ్-కేస్ ల్యాబ్‌లను ప్రదానం చేసిన 100 సంస్థల జాబితాలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ చోటు దక్కించుకుంది. శుక్రవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 100 విద్యా సంస్థలకు 5జీ ల్యాబ్‌లను ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నిర్వహించిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ప్రారంభ సెషన్‌లో సంస్థలకు ల్యాబ్‌లను ప్రదానం చేశారు. నిట్ వరంగల్‌లోని అధ్యాపకులు, విద్యార్థుల కోసం అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం చేశారు. సెటప్ చేసిన తర్వాత ల్యాబ్‌లు వివిధ సామాజిక ఆర్థిక వర్టికల్స్‌లో 5జీ అప్లికేషన్‌ల అభివృద్ధి, ప్రయోగాలను సులభతరం చేయడానికి పని చేయనున్నాయి. విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, విద్యుత్తు, పట్టణ నిర్వహణ, మైనింగ్, లాజిస్టిక్స్, వనరుల నిర్వహణ, పర్యాటకం, క్రీడలు, భద్రత, ఇ-గవర్నెన్స్ మొదలైన సామాజిక ఆర్థిక వర్టికల్స్‌లో వినియోగ కేసులు విస్తరించనున్నాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ డి.వకుల మాట్లాడుతూ వినూత్నమైన 5జీ అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థలకు మంజూరు చేసిన మూడు ప్రతిష్టాత్మక 5జీ వినియోగ కేస్ ల్యాబ్‌లలో నిట్ వరంగల్ ఒకటిగా నిలిచిందన్నారు. ఈ ప్రాంతంలోని విద్యావేత్తలు, మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ ఎంఈ), స్టార్ట్-అప్‌లకు సేవలను అందించడానికి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఈ ల్యాబ్ ఏర్పాటు చేయబడుతుందన్నారు. ఈ ల్యాబ్‌ను యూజీ, పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు ఉపయోగించుకుంటారన్నారు. హెల్త్‌కేర్, ఆటోమోటివ్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎడ్యుకేషన్, లాజిస్టిక్స్ మొదలైన రంగాలలో వినూత్న పరిష్కారాల కోసం 5జీ ల్యాబ్ ఉపయోగించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ టెలికాం సర్వీస్ జనరల్ మేనేజర్ బి ఎస్ ఎన్ ల్ వరంగల్ బిజినెస్ ఏరియా ఎం.చంద్రమౌళి, ఇండియన్ టెలికాం సర్వీస్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ - ఏపీ లైసెన్స్ సర్వీస్ ఏరియా వి.అరుణ్ కుమార్, బి ఎస్ ఎన్ ల్ వరంగల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ సీహెచ్ విజయ భాస్కర్ రెడ్డి, బి ఎస్ ఎన్ ల్ ఇతర సహాయక సిబ్బంది, ప్రొఫెసర్ పి.రతీష్ కుమార్ డీన్ (ప్లానింగ్, డెవలప్‌మెంట్), ప్రొఫెసర్ వీటీ.సోమశేఖర్ డీన్ (రీసెర్చ్, కన్సల్టెన్సీ), ప్రొఫెసర్ ఎ.వేణు వినోద్ డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్), ప్రొఫెసర్ డి.వకుల, డిపార్ట్‌మెంట్ ఈసీఈ, ప్రొఫెసర్ పి.శ్రీహరి రావు, ప్రొఫెసర్ ఎల్.ఆంజనేయులు, ప్రొఫెసర్ పి.మురళీధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైసలిచ్చుకో.. టికెట్ పుచ్చుకో..

## గెలుపు గుర్రాల పేరిట దందా
## రాజకీయాన్ని భ్రష్టు పట్టిస్తున్న నేతలు
## నీతి, నిజాయితీ పరులకు దక్కని టికెట్

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాజకీయాలు భ్రష్టు పడుతున్నాయి. నీతి, నిజాయితీ ఉన్న వారికి రాజకీయాల్లో స్థానం లేకుండా పోతోంది. ప్రజలకు సేవ చేయాలన్న దానికంటే గెలిచాక ఎంత సంపాదించాలన్న వారికే పార్టీలు పట్టం కడుతున్నాయి. గతంలో పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తే..నేడు ఆ ట్రెండ్ మారింది. డబ్బు బలం ఉన్నవారే రాజకీయాల్లో రారాజుగా వెలుగొందుతున్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మందు విచ్చలవిడిగా పంపిణీ చేసిన వారే విజేతలుగా నిలుస్తున్నారు. ఓటుకు నోటు చొప్పున లెక్కించి బహిరంగంగా వేలం వేస్తున్నారు. దీంతో ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోవాల్సిన ప్రజా నాయకులు కరువవుతున్నారు.

### గెలుపు గుర్రాల పేరిట దందా..

ప్రస్తుతం రాష్ట్రంలో గెలుపు గుర్రాల పేరిట దందా సాగుతోంది. ఆరాటం వద్దు..పోరాటం వద్దు..ధర్నాలు, మెంబర్ షిప్ తో అవసరం లేదు..టై మీద రావాలి.. పెద్ద మొత్తంలో ముట్టజెప్పాలి..టికెట్ పొందాలి అన్నట్లుగా ప్రస్తుత రాజకీయాలు సాగుతున్నాయి. పార్టీకోసం రోడ్డెక్కి ఉద్యమాలు చేసిన వారు జీరోలుగా మారుతున్నారు. ధర్నాలు, రస్తారోకోలు చేసిన వారు కంటికి కనిపించడం లేదు. డబ్బులు లేవన్న 'మిష'తో టికెట్లు నిరాకరిస్తున్నారు. అన్ని పార్టీలు నియోజకవర్గం మూలాలు తెలియని వారికి టికెట్లు ఇస్తూ అప్పటివరకు కష్టపడిన వారిని ఆగం చేస్తున్నారు.

### నిజాయితీ పరులకు దక్కని టికెట్..

ఎంతో కాలంగా పార్టీని పట్టుకొని అభివృద్ధికి పాటు పడిన వారికి టికెట్ల కేటాయింపులో మాత్రం అన్యాయం జరిగింది. ప్రజల కోసం పనిచేసే వారికి టికెట్లు దక్కడంలేదు. నీతి, నిజాయితీ పరులు రాజకీయాలకు దూరమవుతున్నారు. ఎక్కడైనా ఉండు..ఎంతైనా సంపాదించుకో..అది అక్రమమా..సక్రమమా అన్న అవసరం లేదు. అసెంబ్లీ ఎన్నికలు అనగానే కనీసం రూ.100కోట్ల డబ్బు మూటలతో రా..అనుకున్న ప్రాంతంనుంచి కోరుకున్న పార్టీలో టికెట్ సంపాదించు అన్నట్లుగా రాజకీయాలు సాగుతున్నాయి.

# 50వేల మెజార్టీతో గెలుస్తా..

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముఖ్యమంత్రి కేసీఆర్ నన్ను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడం సంతోషకరమని, ప్రజలు కూడా అలాగే ఆదరిస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో 50వేల మెజార్టీతో విజయం సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ వాడకెళ్ళినా, గల్లీ కెళ్ళినా, డివిజన్ కెళ్ళినా ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ప్రతిచోట బీఆర్ ఎస్ నుంచి లబ్ధి పొందిన వారున్నారన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందిస్తున్నామన్నారు. ఏ వృత్తిలో ఉన్న వారి కైనా, వివిధ రకాల పెన్షన్ల వారికైనా అనేక అభివృద్ధి ఫలాలు ఇచ్చిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది, ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. ప్రతి చోటా ఆత్మీయంగా పలకరించి వారి ఇంట్లో మనిషిగా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందన్నారు. వేరే ఏ ఇతరులు వచ్చినా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని హెచ్చరించారు. 2009 నుంచి ఇప్పటివరకు కేసీఆర్ నమ్మకంగా వారికి తోడుగా పనిచేస్తున్నానని, డివిజన్ అధ్యక్షుడు కార్పొరేటర్ పశ్చిమ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఎంతగానో పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలు తీర్చడానికి పాటుపడుతున్నారన్నారు. గతంలో కంటే ఈసారి మరింత మెజారిటీతో అనగా 50వేలకు పైచిలుకు మెజార్టీతో గెలుస్తాననే ధీమాను వ్యక్తం చేశారు. రెట్టింపు ఉత్సాహంతో అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్ననని అన్నారు. కరోనా కష్టకాలంలో, వరదలు వచ్చినప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి నా వంతు బాధ్యతగా కృషి చేశానన్నారు.

### చేయికి ఓటేస్తే ఇబ్బందే..

చేయికి ఓటేస్తే రైతులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని, కాంగ్రెస్ వాళ్ళకు అధికారం ఇస్తే కుక్కలు చింపిన విస్తరి అవుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ముచ్చటగా మూడోసారి శాసనసభ ఎన్నికలు రాష్ట్రంలో జరుగుతున్నాయని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. అలాగే మలిదశ ఉద్యమానికి ఆలోచనకు పురుడు పోసిన వరంగల్ మహానగరం, తెలంగాణ ఉద్యమానికి కాకతీయ విశ్వవిద్యాలయం కూడా ఎంతగానో కృషి చేసిందన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం దగాపడ్డదని, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం ఆ రోజున 2001లో గులాబీ జెండాను ఆవిష్కరించి రాజకీయ ఉద్యమ పార్టీగా అవతరించి, నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి రాష్ట్రం సాధించేవరకు అనేక కార్యక్రమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ చీకటి శారద, మైనారిటీ నాయకులు నయీముద్దీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ మృతుల కుటుంబానికి భద్రత

## చెక్కు అందజేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ వాయిస్, క్రైం :** పోలీస్ మృతుల కుటుంబానికి అండగా ఉంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రకటించారు. ఇటీవల ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుంచి మంజూరైన చెక్కును సీపీ శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. గీసుగొండ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న డి.అశోక్ కుమార్ గత ఆగస్ట్ 28న గుండెపోటుతో మరణించారు. దీంతో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన రూ.7.89 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి ఝాన్సీకి అందజేసారు. ఈ సందర్భంగా వారి కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఏఓ రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ యుగేందర్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై అవగాహన

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పక్షాలకు అవగాహన అవసరం అని వరంగల్ (తూర్పు) నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం వరంగల్ (తూర్పు)106- నియోజక వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ విధానం, సువిధ అప్ ద్వారా ఫిర్యాదు చేసే విధానం, ఎన్నికల సరళిపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్ ఓ హాజరై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ)పై రాజకీయ పార్టీలకు అవగాహన ఉండాలని, నామినేషన్ ప్రక్రియ గురించి ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. సువిధ పోర్టల్ ద్వారా నామినేషన్ లను దరఖాస్తు చేసుకోవచ్చునని, పేర్కొన్న అన్ని అంశాలను సమగ్రంగా పూర్తి చేయవలసి ఉంటుందని సూచించారు. అన్ని కాలమ్స్ ను పూరించాలని, ఖాళీగా వదిలి వేస్తే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, తహాశీల్దార్ ఇక్బాల్, మాస్టర్ ట్రైనర్ సందీప్ కుమార్ తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు సయ్యద్ ఫైజుల్ల (ఎం.ఐ.ఎం), శ్యామ్, అడేపు వెంకటేష్ (బీజేపి), మనోహర్ (బీఆర్ ఎస్)తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com